




# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక



పబ్లిష్ : తెలంగాణ | బుధవారం 02 -07-2025 | సంపుటి : 01 సంచిక :203 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




## పాశమైలారం ఘటనా స్థలాన్ని
# పరిశీలించిన సీఎం రేవంత్

### మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం

- పాశమైలారం ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎం సీఎం రేవంత్
- మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం
- కంపెనీ నుంచి ఇప్పిస్తామన్న సీఎం రేవంత్

పాశమైలారంలోని సిగాచి కంపెనీ ఘటన స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. సమగ్ర నివేదిక కోసం కొత్త కమిటీని నియమించారు. డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాలను వెంటనే బాధిత కుటుంబాలకు అప్పగించాలని సీఎం ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం కంపెనీ నుంచి ఇప్పించే విధంగా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. గాయపడిన వారికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని సీఎం రేవంత్ ఆదేశించారు.



**ఆకాంక్ష తెలంగాణ :**
సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు సంభవించిన ఘటన స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్, రాజనర్సింహ్మాతో కలిసి పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

మిగతాది 2 లో...

## శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

- తెలంగాణలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట
- విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు రూపొందించాలని డిప్యూటీ సీఎం
- ఇక నుంచి విద్యార్థులందరికీ కూడా హెల్త్ కార్డులు జారీ..



**తెలంగాణ ఆకాంక్ష :**
తెలంగాణలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కార్డులు రూపొందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. అవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. హాస్టళ్లు, గురుకులాల పర్యవేక్షణకు ప్రత్యేక విజిట్

మిగతాది 2 లో...

## మణికొండలో కూల్చివేతలు మొదలు

- మణికొండలో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు
- చిత్రపురి కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిని కూల్చివేశారు
- అక్రమ కట్టడాలపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని అధికారులు



**హైదరాబాద్ ఆకాంక్ష :**
హైదరాబాద్ మణికొండలో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు. చిత్రపురి కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిని

మిగతాది 2 లో...

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్డేట్

- తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు
- పంపిణీకి ముహూర్తం ఖరారు
- జూలై 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- తెలంగాణ కొత్త రేషన్ కార్డులు



**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నవారికి శుభవార్త. జులై 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నారు. తొలి విడతలో 2 లక్షలకు పైగా లబ్ధిదారులకు కార్డులు అందించనుండగా... ప్రజాపాలన, మీ-సేవ దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేశారు. ఈసారి స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్డేట్ వచ్చింది. రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నవారికి రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. కొత్త కార్డుల పంపిణీకి ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. తొలి విడతలో మొత్తం 2 లక్షలకు

మిగతాది 2 లో...

## ఆ అధికారుల ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలి

- అక్రమ నిర్మాణాలపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు
- ట్యాంక్ బండ్‌పై ఫోటోల ప్రదర్శన చేయాలని ఆదేశం

**హైదరాబాద్ ఆకాంక్ష :**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రాజేంద్రనగర్‌లోని ఓ ప్రైవేటు భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవట్లేదని ఓ పిటిషనర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ విజయసాయిరెడ్డి.. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి అధికారుల ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై అధికారులు తీసుకుంటున్న చర్యల పట్ల తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఓ పిటిషన్ విచారణ సందర్భంగా అధికారుల నిర్లక్ష్యంపై మండిపడింది. అటువంటి అధికారుల ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలని కీలక వ్యాఖ్యలు చేసింది. రాజేంద్రనగర్‌లోని తమ ప్రైవేటు భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని.., ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని నగరానికి చెందిన

మిగతాది 2 లో...



## నేను మీరనుకున్నంత సౌమ్యుడిని కాదు

### బీజేపీ కొత్త అధ్యక్షుడు హాట్ కామెంట్స్

- నేను మీరనుకున్నంత సౌమ్యుడిని కాదు
- విద్యార్థుల సమస్యలపై పోరాడుతూ 14 సార్లు జైలుకు వెళ్లా
- బీజేపీ కొత్త అధ్యక్షుడు హాట్ కామెంట్స్



**తెలంగాణ, ఆకాంక్ష :**
బీజేపీ నూతన అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించిన ఆయన తొలి

మిగతాది 2 లో...

## బంగాళాఖాతంలో అల్పపీడనం

- బంగాళాఖాతంలో అల్పపీడనం
- పలు జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్
- రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు



**తెలంగాణ, ఆకాంక్ష :**
తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు రెయిన్ అలర్ట్ జారీ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని

మిగతాది 2 లో...

## నేను మీరనుకున్నంత సౌమ్యుడిని కాదు

ప్రసంగంలోనే ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాను సౌమ్యుడిని కాదని.. విద్యార్థి దశలో 14 సార్లు జైలుకు వెళ్లానని గుర్తు చేసుకున్నారు. పార్టీలో 'కొత్త', 'పాత' భేదాలు లేవని కార్యకర్తలే పార్టీ బలమని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఫేక్ న్యూస్, ట్రోలింగ్ చేస్తున్నాయని తప్పుడు ప్రచారం చేసేవారిని జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ కేంద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కేంద్రమంత్రి శోభాకరంద్లాజే ఆయన ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. అనంతరం రాంచందర్‌రావుకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నుంచి నూతన అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడిన ఆయన తొలి స్పీచ్‌లోన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాను అందరూ అనుకున్నట్లు సౌమ్యుడిని కాదని అన్నారు. క్యాంపస్‌లో చదువుతున్న రోజుల్లోనే 14 సార్లు జైలుకు పోయినట్లు చెప్పుకొచ్చారు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసి లాఠీ దెబ్బలు తిన్న విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీలో 'కొత్త', 'పాత' అనే భేదాలు లేవని స్పష్టం చేశారు. బిడ్డ పుట్టగానే కుటుంబ సభ్యులు అయినట్టు పార్టీలో చేరగానే వారంతా పార్టీ కుటుంబ సభ్యులే అని వ్యాఖ్యనించారు. తాను పేరుకే అధ్యక్షుడినని ఎప్పటికీ కార్యకర్తను, ప్రజల సేవకుడినేనని పేర్కొన్నారు. పార్టీ ఈ స్థాయికి ఎదిగిందంటే ఎంతో మంది కార్యకర్తల, నాయకుల త్యాగాలు, చెమట కష్టమే కారణమని కొనియాడారు. నక్సలైట్ల తూటాలకు బలైన బీజేపీ నాయకుల బలిదానాల వల్లే పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, తాను కూడా నక్సలైట్ బాధితుడినేనని గుర్తుచేసుకున్నారు. కలిసికట్టుగా గోల్కొండ కోటపై బీజేపీ జెండా ఎగరేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాలని, యువకులు, మహిళలు బీజేపీలోకి రావాలని అన్నారు. తెలంగాణ ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారని, పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వాట్సాప్ యూనివర్సిటీలను పెట్టుకుని ఫేక్ న్యూస్‌తో ట్రోలింగ్ చేస్తున్నాయని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను క్రిమినల్ లాయర్‌ను కాబట్టి ఫేక్ న్యూస్ సూత్రధారులను బోనులో నిలబెట్టేందుకూ వెనుకాడనని హెచ్చరించారు. రాంచందర్ రావు సౌమ్యుడు, మెతక మనిషే అయినా యుద్ధంలోకి దిగితే యోధుడినేనని అన్నారు. ఏబీవీపీలో ఉన్నప్పుడు జైలుకు వెళ్లి, పోలీసుల లాఠీ దెబ్బలు తిని, కాళ్లు, చేతులు విరగ్గొట్టుకున్నా సిద్ధాంతాన్ని వీడకుండా పనిచేసిన అనుభవం తనకు ఉందని చెప్పారు. గతంలో విద్యార్థులు, న్యాయవాదులు, పేదల పక్షాన న్యాయ పోరాటం చేశానని ఇకపై తెలంగాణ ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అందరితో కలిసి పనిచేసి బీజేపీని అధికారంలోకి తీసుకొస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్డేట్



పైగా లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం అర్హత పొందిన దరఖాస్తుదారుల జాబితాను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. రాష్ట్రంలో చాలా ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల మంజూరు నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ కార్డుల జారీ కోసం ఒక కేబినెట్ సబ్-కమిటీని నియమించింది. కొత్త రేషన్ కార్డుల జారీలో అవలంబించాల్సిన విధానం, అర్హతల గురించి సబ్-కమిటీ ఇచ్చిన సూచనలను ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కొత్త కార్డుల కోసం, అలాగే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను జత చేసేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులతో పాటు మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వడపోత చేపట్టిన అనంతరం అర్హులైన వారి జాబితాను ఖరారు చేశారు. వారికి రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరాయంగా కొసాగుతోందని.. అర్హులు ఎప్పుడైన అప్లయ్ చేసుకోవచ్చునని అధికారులు ఇది వరకే వెల్లడించారు. ఇక కొత్తగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభల్లో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు. కొత్త రేషన్ కార్డులు సరికొత్తగా బార్ కోడ్‌తో, ఈజీ యాక్సెస్ చేసేలా రూపొందిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే కొత్త కార్డు స్వరూపంపై తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే స్మార్ట్ కార్డు నమూనాను ప్రభుత్వం విడుదల చేయబోతున్నట్లు సమాచారం. ఈ స్మార్ట్ కార్డులు ఏటీఎం కార్డు సైజులో ఉండనున్నాయి. ఒక వైపు ముఖ్యమంత్రి ఫోటో, మరొక వైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఫోటో, మధ్యలో తెలంగాణ ప్రభుత్వ లోగో ఉండేలా వీటిని డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

చెప్పారు. కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు ఛాన్స్ ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. నేటి నుంచి మూడు రోజులపాటు ఈ వర్షాలు ఉంటాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తెలుగు రాష్ట్రాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏపీ, తెలంగాణలకు అల్పపీడనం విస్తరించడంతో గత 24 గంటలుగా అనేక జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఈ అల్పపీడనం మరింత బలపడటంతో తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. నేటి నుంచి మరో మూడు రోజుల వరకు తూర్పు తెలంగాణ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. నేడు పలు జిల్లాల్లో ముసురుతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ములుగు, భద్రాద్రి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, యాదాద్రి, సిద్దిపేట, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, సిరిసిల్ల, నిజామాబాద్, నారాయణపేట్, మేడ్చల్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో సాధారణ నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా నల్లని మేఘాలు కమ్ముకోవడంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది. పలు సోమవారం (జూన్ 30) సాయంత్రం నుంచే ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంలోనూ భారీ వర్షం కురిసింది. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నాన్‌స్టాప్‌గా కురిసిన వర్షంతో నగరం తడిసి ముద్దయింది. చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడగా.. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలా ఈ వర్షాలు రైతులకు ఆనందాన్ని కలిగిస్తుండగా.. హైదరాబాద్ నగర ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వర్షం కురిసే సమయంలో బయటకు వెళ్లొద్దని సూచించారు.

## పాశమైలారం ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎం రేవంత్



సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తించిన మృతదేహాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బంధువులకు అప్పగించాలని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో గతంలో తనిఖీలు నిర్వహించారా? బాయిలర్ల పనితీరును పరిశీలించి ఏమైనా సమస్యలు గుర్తించారా? అని అధికారులను ప్రశ్నించారు. బాయిలర్ల పనితీరుపై యాజమాన్యానికి ఏమైనా హెచ్చరికలు జారీ చేశారా? అని ఆరా తీశారు. సిగాచి పరిశ్రమలో గతంలో ఏమైనా ప్రమాదాలు జరిగాయా? అని కూడా అడిగారు. అయితే, అధికారులు సీఎం అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పలేకపోవడంతో ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఊహాజనిత సమాధానాలు చెప్పవద్దని హెచ్చరించారు. ప్రమాద ఘటనపై నిపుణులతో చర్చించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే తనిఖీలు చేసిన అధికారులతో కాకుండా కొత్తవారితో ఒక కమిటీని ఏర్పాటు చేసి, తక్షణమే నివేదికను ప్రభుత్వానికి అందజేయాలన్నారు. చనిపోయిన కార్మికులకు ఏదైనా బీమా ఉందా? అని కూడా ఆరా తీశారు.

**పాశమైలారం ఘటన.. తొలగిస్తున్న కొద్దీ బయటపడుతున్న శవాలు**

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇతర పరిశ్రమల్లోనూ తనిఖీలను ముమ్మరం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిహారం విషయంలో తీసుకున్న నిర్ణయం ఏంటో చెప్పాలని కంపెనీ ప్రతినిధిని అడిగారు. ఘటన జరిగి 24 గంటలు గడుస్తున్నా.. కంపెనీ ఎండీ స్పాట్‌కు రాకపోవటంపై సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇలాంటి ప్రమాద సమయంలో మానవత్వంతో వ్యవహరించాలని హితవు పలికారు. ప్రమాదంపై కంపెనీ యాజమాన్యమే పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిశ్రమలో పనిచేసే వారి నైపుణ్యాల గురించి కూడా సీఎం రేవంత్ ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు కంపెనీ నుంచే రూ. కోటి పరిహారం ఇచ్చే విధంగా అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. తక్షిణ సాయంగా మృతుల కుటుంబాలకు లక్ష, గాయపడిన వారికి రూ. 50 వేలు ప్రకటించారు. కాగా, సోమవారం ఉదయం సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 36 మంది మృతి చెందారు. మరో 40 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో మొత్తం 108 మంది ఉండగా.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. చాలా వరకు మృతేదహాలు గుర్తు పట్టలేనతంగా కాలిపోయాయి. మార్చురీ వద్ద డెడ్‌బాడీలు ఎవరివో తెలియక బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతుల కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

క్యాలెండర్‌ను రూపొందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తాజాగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సమగ్రమైన హెల్త్ కార్డులను రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఏదైనా అనారోగ్యం తలెత్తితే, ఆన్‌లైన్ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి ఉచిత వైద్య సేవలు అందించేందుకు అవి సంసిద్ధంగా ఉన్నాయని, ఆ సేవలను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. మంగళవారం ప్రజాభవన్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆయన ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. హాస్టళ్లు, గురుకులాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఏ అధికారి ఏ రోజు పర్యటించారు, ఏ అంశాలను పరిశీలించారు అనే దానిపై ఎప్పటికప్పుడు నివేదికలు రూపొందించాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పర్యటనలు, సమీక్షల కోసం పకడ్బందీగా విజిట్ క్యాలెండర్‌ను రూపొందించాలని డిప్యూటీ సీఎం సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలను సైతం భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. డాక్టర్ల సూచనల మేరకు పకడ్బందీ మెనూను ఖరారు చేశామని, ఈ మెనూ అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో ప్రముఖంగా కనిపించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాల అద్దె భవనాల్లోని సౌకర్యాలు, భవనాల వివరాలతో కూడిన నివేదికను రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. అన్ని వసతి గృహాల్లో దోమ తెరలు ఏర్పాటు చేయాలని, రన్నింగ్ వాటర్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ అవసరాలు తీర్చుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ అమలు తీరు, సొసైటీల వారీగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పురోగతిపై కూడా సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ క్షితిజ, మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ షఫీ, బీసీ గురుకుల సెక్రటరీ సైదులు, ఎస్టీ గురుకుల సెక్రెటరీ సీతాలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ చర్యలన్నీ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, ఆరోగ్య భద్రత కల్పించడానికి ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతున్నాయి.

## మణికొండలో కూల్చివేతలు మొదలు

కూల్చివేశారు. అక్రమ కట్టడాలపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని అధికారులు తెలిపారు. అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా హైడ్రా 4100 మంది సిబ్బందితో సహాయక చర్యలకు సిద్ధమైంది. హైదరాబాద్‌లోని మణికొండలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదుల ఆధారంగా.. మంగళవారం (జూలై 1) చిత్రపురి కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను అధికారులు నేలమట్టం చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ ఆధ్వర్యంలో ఈ కూల్చివేతల ప్రక్రియ కొనసాగింది. నగరంలో పెరుగుతున్న అక్రమ కట్టడాలపై ప్రభుత్వ నిబద్ధతను మరో సారి చాటి చెప్పింది. ఇప్పటికే హైడ్రా వంటి సంస్థ అక్రమ నిర్మాణాల భరతం పడుతుంటే.. దాంతో పాటు.. టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఇలాంటి నిర్మాణాలపై కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో నిర్మించిన రోహౌస్‌లలోని అక్రమ భాగాలపై ఫిర్యాదులు రావడంతో అధికారులు వాటిని తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య జరిగిన ఈ కూల్చివేతలు, అక్రమ నిర్మాణదారులకు తీవ్ర హెచ్చరికను పంపాయి. మరో నిర్మాణాన్ని కూల్చివేసేందుకు అధికారులు వెళ్లినప్పుడు.. అందులో నివాసం ఉంటున్న వారు ఒక రోజు సమయం ఇవ్వాలని కోరారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడితే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి, వాటిని నెలమట్టం చేయడానికి వెనుకాడబోమని వారు తేల్చి చెప్పారు. నగరంలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టడం ద్వారా, పట్టణ ప్రణాళికను మెరుగుపరచడం, ప్రజలకు సురక్షితమైన జీవనాన్ని అందించడం లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. ఈ చర్యలు భవిష్యత్తులో అక్రమ కట్టడాల సంఖ్యను తగ్గించి, నగర అభివృద్ధికి తోడ్పడతాయని భావిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా చూడటం ద్వారా నగర సౌందర్యం, నివాసితుల భద్రతకు భరోసా లభిస్తుంది. ఇదిలా ఉండగా.. వర్షాకాలం నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోడానికి హైడ్రా పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. 150 మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను రంగంలోకి దించింది. ఒక్కో షిఫ్టులో నలుగురు చొప్పున మూడు షిఫ్టుల్లో పని చేస్తారు. ఇలా 150 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాల్లో మొత్తం 1800ల మంది ఉంటారు. వర్షపు నీరు నిలిచే (368 స్టాటిక్ టీమ్‌లు) చోట రెండు షిఫ్టుల్లో పని చేసేలా 734 మంది సిద్ధమయ్యారు. వీరికి తోడు హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు 51 వర్షాకాలం పనుల్లో నిమగ్నమయ్యాయి. ఒక్కో టీమ్‌లో 18 మంది ఉంటారు. ఇలా డీఆర్ ఎఫ్ సిబ్బంది 918 మంది సేవలందిస్తారు. వీరు ఒక్కో షిఫ్టుల్లో ఆరుగురు చొప్పున పని చేస్తారు. వీరికి తోడు ఎమర్జెన్సీ బైకు బృందాలు 21 ఉన్నాయి. ఒక్కో బైకుపైన ఇద్దరు చొప్పున మొత్తం 42 మంది పని చేస్తారు. 30 సర్కిళ్లలో పనులను పర్యవేక్షించేందుకు హైడ్రాకు చెందిన మార్షల్స్ 30 మంది ఉంటారు. ట్రాఫిక్ పోలీసులతో కలసి పని చేసేందుకు రెండు షిఫ్టుల్లో కలిపి 200ల మందితో 20 బృందాలు, చెట్టుకొమ్మలు, చెత్తను ఎత్తుకెళ్లేందుకు వీలుగా.. ఒక్కో షిఫ్టులో ముగ్గురు చొప్పున ఉండేలా 240 మంది అందుబాటులో ఉంటారు. ఇలా అధికారులతో కలిసి వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసేందుకు మొత్తం 4100 మంది సేవలందించనున్నట్లు హైడ్రా అధికారులు పేర్కొన్నారు.

## ఆ అధికారుల ఫోటోలు ట్యాంక్‌బండ్‌పై ప్రదర్శించాలి

సయ్యద్ రహీమున్నీసా సహా మరో ఏడుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణలో భాగంగా పిటిషన్ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ విజయసాయి రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోటం ఏందని అధికారులను ప్రశ్నించారు. అటువంటి అధికారుల ఫోటోలను ప్రజలందరూ చూసే విధంగా ట్యాంక్ బండ్‌పై ప్రదర్శించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని స్టాండింగ్ కౌన్సిల్ పేర్కొంది. జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం టాస్క్ ఫోర్స్ అధికారులకు ఉత్తర్వులు పంపించామని అంటున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులేమో పోలీసుల నుండి




భద్రత లేదని, తమకు సహకారం అందడం లేదని చెబుతున్నారు. ఇది శాంతిభద్రతల సమస్య అని పోలీసులు చెబుతున్నారు. ఇలా అందరూ చేతులు దులుపుకుంటే ఎలా?' అంటూ హైకోర్టు ధర్మాసనం అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం, బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేయడం పట్ల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వచ్చే వాయిదాలోగా పిటిషనర్ ఇచ్చిన వినతి పత్రంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ ఘటన అక్రమ నిర్మాణాల నియంత్రణలో ప్రభుత్వ యంత్రాంగం ఎదుర్కొంటున్న సవాళ్లను, అధికారుల నిర్లక్ష్యాన్ని మరోసారి స్పష్టం చేసింది. హైకోర్టు వ్యాఖ్యలు అక్రమ నిర్మాణాల విషయంలో అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

# రోగుల సేవలో నిరంతరం కృషి చేసే వైద్యులకు గౌరవ వందనం



**అల్లూరి జిల్లా, చింతపల్లి ఆకాంక్ష జూలై 01 :-** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి ఏరియా ఆసుపత్రి ఆవరణంలో వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డా. ఇంద్ర ప్రియాంక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా డా. ఇంద్ర ప్రియాంక మాట్లాడుతూ వైద్యులు సమాజంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని, రోగుల ఆరోగ్యం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో శిశువుల వైద్య నిపుణురాలు డా. నీలవేణి, స్త్రీల వైద్య నిపుణురాలు డా. వాసవి, జనరల్ మెడిసిన్ వైద్యాధికారి డా. సంతోష్, కంటి వైద్య నిపుణురాలు డా. అనూష, ఇన్చార్జి సూపరిండెంట్ చంద్రశేఖరరావు, వైద్యాధికారులు శ్రీలత, రుక్మిణి, లావణ్య, భారతి, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం



**ఆకాంక్ష న్యూస్/** ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, గిడ్డి ఈశ్వరి, సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు,పాడేరు మండలం లగిసపల్లి పంచాయతీ ఉగంగొయ్యి గ్రామం మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కలెక్టర్ దినేష్ కుమార్,తో కలిసి, ఈశ్వరి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎడతెరిపి లేని వర్షంలోనే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం విశేషం. ఈ సందర్భంగా గిడ్డీ,ఈశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్నా అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వులు చూడాలన్న ఉద్దేశంతో ఒకటో తారీఖునే పెన్షన్స్ అందజేస్తుందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.3,000 ఉన్న పెన్షన్ రూ.4000 చేసి అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచి ఎన్నికల హామీలు నిలబెట్టుకున్న ప్రభుత్వంగా నిలిచిపోయిందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా పెన్షన్ దారులకు పింఛన్ సొమ్ము, ఉద్యోగులకు వేతనాలు ఒకటో తేదీని ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం తీసుకురాబోతుందని గిడ్డీ ఈశ్వరి,తెలిపారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు అందజేస్తామని పిఎం కిసాన్ అందజేసిన సమయాల్లోనే అన్నదాత సుఖీభవ డబ్బులను కూడా ప్రభుత్వం రైతులు అందించేందుకు సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు బొర్ర విజయ రాణి, తెలుగు యువత అధ్యక్షులు దప్పోడి వెంకటరమణ (బుజ్జి), లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, నియోజకవర్గం ఎస్టిసి అధ్యక్షుడు బుక్క జగదీష్ సచివాలయ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేడా బుడగ జంగాల కు అన్ని ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి



**శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిధి..** మంగళ వారం రోజు 1/7/2025 న రాష్ట్ర బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో అట్లూరి లక్ష్మణ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి ని కలిసి బేడ బుడగ జంగాల సమస్యలు మరియు రాష్ట్రంలో బేడ బుడగ జంగాలకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత మరియు ప్రత్యేక కార్పొరేషన్ మరియు హైదరాబాదులో బేడ బుడగ జంగాల సంఘానికి స్థలం మరియు భవనం నిర్మాణం మరియు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో బేడ బుడగ జంగాల కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల విషయంపై కలిసి విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో పత్తి బసవ శివ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మరియు పస్తం పరుశురాం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# వ్యాధుల నివారణపై అవగాహన ర్యాలీ




**పులివెందుల జులై 1 (ఆకాంక్ష):** పులివెందుల పట్టణ పరిధిలోని భాకరాపురం అర్బన్ హెల్త్ సెంటర్ నందు మంగళవారం దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు, వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంతి కుమార్ మాట్లాడుతూ దోమ కాటు వల్ల మలేరియా, డెంగు, చికెన్ గునియా, బోదకాలు మెదడు వాపు వ్యాధి తదితర వ్యాధులు వస్తాయన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాత్రి సమయంలో దోమతెరలు తప్పకుండా వాడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పనికిరాని ప్లాస్టిక్ సామాన్లు గాజు సీసాలు ఇంటి పరిసరాలకు దూరంగా పారవేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే పాటించాలని సిద్దయ్య కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, సుజాత, ఆశా కార్యకర్త సులోచన తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా ప్రయాణించేది ఎలా, పంట పొలాల మాదిరిగా పూలబంద నుండి కుమ్మరితోము రహదారి



**అల్లూరి జిల్లా / ఆకాంక్ష న్యూస్ జులై 1 :** పాడేరు మండలంలో వంట్లమామిడి పంచాయతీ పరిధిలో పూల బంధ, నుండి కుమ్మరి తోము గ్రామాల రహదారి అధ్వానంగా మారింది, కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు పంట పొలాల తలపిస్తుంది, ఈ ప్రాంతం గిరిజనులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది, అత్యవసర సేవలకు స్వస్తి పలికాల్సిన పరిస్థితి తప్పడం లేదు, వర్షాకాలం వస్తే చాలు ఈ ప్రాంత ప్రజలు నరకం చూడాల్సిన పరిస్థితి అనేకమార్లు పాడేరు ఐటిడిఏ స్పందనలో వినాతులు ఇచ్చిన నేటికి ఈ రహదారి దుస్థితి మారిన పరిస్థితి పోలేదు, రోడ్డు దుస్థితితో రవాణా సౌకర్యం పూర్తిగా స్తంభించిందని ఈ ప్రాంతంలో గిరిజనులు అనరోగ్య బారిన పడితే 108, 104, వంటి అంబులెన్సులు కూడా తిరగలేని పరిస్థితి స్వతంత్రం వచ్చి దశాబ్దాల కాలం గడుస్తున్న నేటికీ ఈ గ్రామాల గిరిజనులు దుర్భార జీవితాలు గడుపుతున్నారు, ఎన్ని కాల సమయంలో రాజకీయ నాయకులు ఇచ్చే హామీలు బుట్ట దాఖలు అవుతుందని , ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇటువంటి పరిస్థితి వెంటాడుతుందని ఈ ప్రాంత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పాలకులు స్పందించాలని రోడ్డు సౌకర్యం లేని గ్రామాలపై దృష్టి సారించి రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని గిరిజన ప్రజలు అధికారులు, అధికార పార్టీ పాలకుల పై మొరపెట్టుకున్న స్పందించిన పాపన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తక్షణం ఈ రహదారి నిర్మాణం కు అవసరమైన నిధులు మంజూరు చేసి రోడ్డు సౌకర్యం కు సహకరించాలని ఈ ప్రాంత గిరిజనులు ఆవేదనతో విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేక్ కటింగ్‌తో జన్మదిన వేడుకలు ఘనత సంతరించుకున్నాయి

## జన్మదినం సందర్భంగా నాయకుల సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేసిన ప్రజాప్రతినిధులు

**అల్లూరి జిల్లా, చింతపల్లి ఆకాంక్ష జూన్ 1 :-** పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్రల జన్మదిన వేడుకలు చింతపల్లి కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎంపీపీ కోరాబు అనూష దేవి ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నేతలకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. నేతలు ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, జిల్లాకు అభివృద్ధి పథకాలు అందించాలని ఆకాంక్షలు వ్యక్తమయ్యాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేడుకల్లో జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చిందాడ అప్పారావు, మాజీ ఎంపీపీ మచ్చమ్మ, వార్డు సభ్యులు బండారు నాయుడు, మాజీ ఎంపీటీసీ ఎర్రం శెట్టి వెంకటేశ్వరమ్మ (బుజ్జమ్మ), వసుపరి వెంకటలక్ష్మి, రాణి, సోషల్ మీడియా కన్వీనర్ పెదపూడి మధు, ధారబాబు, నరేష్, కవడం ఈశ్వరరావు తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హర్షధ్వానాలు చేశారు. కేక్ కటింగ్ అనంతరం పాల్గొన్నవారికి మిఠాయిలు పంపిణీ చేసి ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. నాయకుల సంక్షేమ కార్యక్రమాలకు గ్రామస్థుల మద్ధతు ప్రకటించారు.

# ప్రధానంగా పశుసంవర్ధక శాఖ ఉద్యోగాల బదిలీలు ఇష్టారాజ్యంగా బదిలీలు

**అల్లూరి జిల్లా/ ఆకాంక్ష స్టాఫ్ న్యూస్ జూలై 1:** ఇష్ట రాజ్యాంగ గ్రామ సచివాలయం ఉద్యోగుల బదిలీలు కౌన్సిలింగ్ లేకుండానే పోస్టింగ్లు పౌచ్ చూడట్లేదు, మెడికల్ చూడట్లేదు

గ్రామ సచివాల ఉద్యోగుల కౌన్సిలింగ్, ఇష్టారాజ్యంగా కొనసాగుతుంది అన్ని శాఖలకు కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు బేకతారు. అల్లూరి జిల్లా, పాడేరు డివిజన్లో గ్రామ సచివాలయ ఉద్యోగులకు అన్ని శాఖల వారికి కౌన్సిలింగ్ కు పిలువకుండానే అధికారులు ఇష్ట రాజ్యాంగ కౌన్సెలింగ్ పెట్టి వారికి అనుకూలమైన వారికి కావలసిన పంచాయితీలు, మండలాలు కేటాయించి పైరవీలులు సాగించుకున్నారు. డబ్బు కొట్టు నచ్చిన గ్రామ సచివాలయం పట్టు అనే చందంగా




ఉద్యోగుల బదిలీలు కొనసాగింది. అరకులోయ దుంబ్రిగూడ అనంతగిరి మండలాలకు చెందిన గ్రామ సచివాలయం ఉద్యోగులకు పాడేరు సీలేరు చింతపల్లి జికె విధి కొయ్యూరు వైపు బదిలీలు చేస్తూ ముంచంగి పుట్టు, పెద్దబయలు వారిని ప్రత్యేకంగా దృష్టి పెట్టుకుని బదిలీలు చేయడం ఆంతిర్యం ఏంటో అంటూ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కౌన్సిలింగ్ కి పిలవకుండా బదిలీలు చేయడంపై పలువురు ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు అనుమానాలకు తావిస్తుంది అంటూ విమర్శాలు గుర్తిస్తున్నారు సచివాలయ వ్యవస్థ ఉద్యోగస్తుల కొందరి అభ్యర్థుల నుంచి ముడుపులు తీసుకొని వారికి నచ్చిన ప్లేస్ లో ప్లేస్మెంట్ ఇవ్వటం జరిగినది దీనిపై ఉద్యోగస్తులు బహిరంగానే చెప్పుకుంటున్నారు ఉద్యోగులందరూ కలిసి జులై 30నా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్కు భీమవరం అన్న పత్రం అందించడంతో వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ ఆదేశాలు బేకతాలు చేస్తూ అధికారులు ఇస్తారాజ్యంగా బదిలీలు కొనసాగిస్తున్నారు. వీటిపై ఆందోళన తీవ్రతం చేస్తామని పలువురు ఉద్యోగస్తులు హెచ్చరిస్తున్నారు.

# జనసేన పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జనసేన పార్టీ డా!!వంపూరు గంగులయ్య జన్మదిన వేడుకలు.



**ఆకాంక్ష న్యూస్/అనంతగిరి అరకు నియోజకవర్గం జూలై 01 :-** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం, జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు, వీరమహిళల ఆధ్వర్యంలో జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు...జనసేన శ్రేణుల అభిమానుల్లో నూతనోత్సాహాన్ని నింపిన ఈ జన్మ దిన వేడుకలు. ఈ సందర్భంగా డా!! వంపూరు గంగులయ్య జన్మదిన వేడుకలు పురస్కరించుకొని జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జనసేన శ్రేణులతో కేక్ కట్ చెయ్యడం జరిగింది..జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో నిబద్ధతతో,క్రమశిక్షణ గల నాయకునిగా రూపుదిద్దుకున్న డా!! వంపూరు గంగులయ్య తన సేవ కార్యక్రమాలు ద్వారా జనసేన పార్టీ అధిష్ఠానం దృష్టిలో మంచి గుర్తింపును సంపాదించుకున్నార అని తెలిపారు..జనసేన పార్టీ కష్టకాలంలో అన్న నిరుత్సాహం చెందకుండా తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సక్రమంగా నివర్తించి జనసేన పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి కృషి చేసిన వ్యక్తి డా!! వంపూరు గంగులయ్య అని వివరణ ఇచ్చారు...పాడేరు అసెంబ్లీ స్థానానికి అవకాశాలు వచ్చినట్టే వచ్చి చేజారిపోయినా,ఏ మాత్రం నిరాశ చెందకుండా మరింత ఉత్సాహంతో పార్టీ కార్యక్రమాలను భుజాలపై వేసుకుని జనసేన పార్టీ సిద్ధాంతాలు ఆశయాలు ప్రజలకు తెలియజేయాలని నిరంతరం జనసేన శ్రేణులకు ప్రోత్సహిస్తూనే అల్లూరి సీతారామరాజు జిల్లాలో జనసేన పార్టీ నీ బలోపేతం చెయ్యడంలో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి డా!!వంపూరు గంగులయ్య అని తెలిపారు...ఒక పక్క తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించుకుంటూ మరోపక్క అనేక సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయంగా జనసేన పార్టీ తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించి జనసేన పార్టీని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బలోపేతం చేస్తున్న మన గిరిజన ముద్దు బిడ్డ మన ప్రియతమ నేత డా!! వంపూరు గంగులయ్య కి జనసేన పార్టీ ముఖ్యనాయకులు జన సేన శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు...అనంతరం జనసేన నాయకులు, వీరమహిళలు పూలబుకెళతో,శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు... డా!! వంపూరు గంగులయ్య మాట్లాడుతూ నాకు ఈ రోజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నా జనసేన కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు..మీకు నాపై ఉన్న అభిమానానికి,ఇలాంటి జనసేన కుటుంబాన్ని ఇచ్చిన జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు..జనసేన పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా వివరించారు...ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు అనంతరం డా!! వంపూరు గంగులయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం ఆధ్వర్యంలో చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయతీ మత్రి, మనోహర్,వంతలా.పరమేశ్ డా!! వంపూరు గంగులయ్య తో చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి కిట్లంగి.పద్మ, విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం,అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొర్ర కమల్ హాసన్,అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలత, పాడేరు మండల అధ్యక్షులు నందోలి.మురళీ కృష్ణ,ఉపాధ్యక్షులు సీసాల.భూపాల్,ఐటీ ఇంచార్జ్ సాలెబు.అశోక్,ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్. అనిల్ కుమార్,పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి.నగేష్, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గొర్లే. వీర వెంకట్,గూడెం మండల అధ్యక్షులు కొయ్యాం బాలరాజు,జి.మాడుగుల మండల అధ్యక్షులు, మాసాడి.భీమన్న, కార్యనిర్వహణ సభ్యులు వంపూరు. సురేష్ పాడేరు మండల నాయకులు లంకెల. పవన్ తేజ్,కుంచె.దేవేంద్ర ప్రసాద్, మజ్జి.సత్యనారాయణ,తల్లే.త్రిమూర్తులు,మజ్జి. సంతోష్,వంపూరు .రమేష్, ఉగ్రంగి.లక్ష్మణరావు, గాజుల.శ్రీను,కూడా రామకృష్ణ, సుర్ల.వీరేంద్ర కుమార్, చిన్న,తరుణ్, గూడెం విలేకరి చంటి, రంపచోడవరం వీరమహిళ.పివరలక్ష్మి, కృష్ణవేణి,సీనియర్ నాయకులు సీతయ్య,బి.త్రిమూర్తులు కార్యకర్తలు నాయకులు, జనసేన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవము




**శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిధి..** మంగళ వారం రోజు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు హైదరాబాదు డాక్టర్స్ ఫోరం సంయుక్తంగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలోని ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగపు కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య బి.జె . రావు మరియు డాక్టర్ రవి ఆంఢ్ర్యూస్, అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగాధిపతులు హాజరై మాట్లాడుతూ " మన దేశంలో 1991జూలై 1వ తేదీ నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం బి.సి. రాయ్ జన్మదినాన్ని ఒక ప్రత్యేకమైన నినాదంతో వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం నినాదం 'ముసుగు ధరించి సంరక్షకులను కాపాడండి. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవితాలకు మరియు సమాజాలకు వైద్యులు చేసే అమూల్యమైన సేవలను గుర్తించి కృతజ్ఞతలు చెప్పడం మరియు గౌరవించడం. డాక్టర్ బి. సి. రాయ్ లండన్ లో రెండున్నర సంవత్సరాలలోనే ఎం ఆర్ సి పి, ఎఫ్ ఆర్ సి పూర్తి చేసిన అత్యంత ప్రతిభావంతుడైన వైద్యుడు. భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు ప్రజలకు వైద్య సేవలు అందించాడు. ఆయన మెడికల్ కళాశాల ఆచార్యునిగా, శాసనసభ్యునిగా, కలకత్తా నగర మేయరుగా, కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా14 సంవత్సరములు పనిచేస్తూ కూడా వైద్యసేవలు అందించారు. వారి పదవీకాలంలో దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, హాబ్రా నగరాలకు ఆయనే పునాది వేశాడు. ఆయన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లకు అధ్యక్షునిగా పనిచేశారు. అలాగే మెడికల్ జర్నల్స్ కు సంపాదకునిగా కూడా పనిచేశారు. కలకత్తా నగరంలో మరియు వెస్ట్ బెంగాల్ లోని అనేక ప్రాంతాలలో పరిశ్రమలు, వైద్య కళాశాలల ఏర్పాటుకు తన వంతు సహకారాన్ని అందించారు. ముఖ్యంగా కలకత్తా నగరంలో పిల్లలకు, మహిళలకు, క్యాన్సర్ పేషంట్లకు ప్రత్యేక హాస్పిటళ్ళను ఏర్పాటు చేయించారు. నర్సింగ్ శిక్షణ కళాశాలలను ఏర్పాటు చేశారు. ఆయన వైద్యరంగంలో ఎన్నో మార్పులు చేయించారు. ఆయన సమాజానికి అందించిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్ని అందచేయడంతో పాటు వారి పేరు మీద జాతీయస్థాయిలో అనేక రంగాలలో లబ్ధప్రతిష్టులైన వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతూ ఉంది"లి అని తెలిపారు. "వైద్యులను మన దేశంలో బివైద్యో నారాయణో హరిః అని అంటాము" అని తెలిపారు. " డబ్ల్యు హెచ్ ఓ ద్వారా వైద్యశాస్త్రంలో అనేక పరిశోధనలు జరిపి సమాజంలో ఉత్పన్నమవుతున్న వ్యాధులకు చికిత్సలను కనుగొనడం జరిగింది. ఇంకా మరిన్ని పరిశోధనలు జరుగవలసిన అవసరం కూడా ఉంది. వైద్య సంబంధిత ఖర్చులు బీద, మధ్యతరగతి వారు భరించలేని స్థితిలో ఉన్నాయి అని అన్నారు. "ప్రస్తుతం మనదేశంలో డాక్టరు, పేషంటుల నిష్పత్తి 1:834 గా ఉంది. జనరల్ ఫిజీషియన్ల కొరత అధికంగా ఉంది. జనరల్ ఫిజీషియన్ అందరికి అందుబాటులో ఉండే వ్యక్తి మరియు పేషంటు యొక్క స్థితిగతులు, ఆరోగ్య సంబంధ విషయాలు అతడికి ఎక్కువగా అవగాహన ఉంటుంది. వారు అందుబాటులో లేకపోవడంతో సాధారణ వ్యాధులకు కూడా స్పెషలిస్టులను సంప్రదించవలసి వస్తుంది. ఫలితంగా ఎక్కువ సమయం వేచి ఉండటం, దాంతో వైద్య ఖర్చులు పెరగడంతో పాటు నివారించగల వ్యాధులు కూడా ప్రాణాంతక పరిస్థితులుగా మారడం జరుగుతుంది. ఒకప్పుడు జనరల్ ఫిజీషియన్ పేషంటు యొక్క రక్షణలో మొదటి వరుసలో ఉండేవాడు. ప్రస్తుత కాలంలో కనుమరుగవుతున్నాడు. ఆధునిక ఆరోగ్య సంరక్షణ ఒక వ్యాపార రంగంగా మారింది. కావున ప్రభుత్వం వారు జనరల్ ఫిజీషియన్ల సంఖ్యను పెంచే ఏర్పాటు చేయాలి. అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు మరిన్ని పరిశోధనలు చేసి వైద్య ఖర్చులు తగ్గించడంతో పాటు పేద, మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలి అని కోరారు. ఈ సందర్భంగా ఆరోగ్య సంరక్షణపై అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి చుట్టు ప్రక్కల గల వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్ లో పనిచేస్తున్న 35 మంది వైద్యులకు డాక్టర్ బి. సి. రాయ్ పురస్కారాలు. ( శాలువ, జ్ఞాపిక, పగిడి ) అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం షేక్ హమీద్ పటేల్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దివేష్ నిగమ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కెప్టెన్ రవీంద్రకుమార్, ప్రొఫెసర్ చక్రవర్తి, డాక్టర్ రాజేష్ రెడ్డి (సిటిజన్ హాస్పిటల్), యూనివర్శిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, వివిధ హాస్పిటల్స్ ప్రతినిధులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి, జనార్ధన్, సి హెచ్. వెంకటేశ్వరరావు, జి. వి. రావు, శివరామకృష్ణ, బాలరాజు, ఉమా చంద్రశేఖర్, వాణి సాంబశివరావు, ఎల్. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా శాఖలో సమూల మార్పు...

- విధుల్లో అలసత్వం వద్దు....
- స్పోర్ట్స్ స్కూళ్ల ఎంపికలో పైరవీలకు తావు లేదు...
- కోచులకు పునఃశ్చరణ తరగతులు...
- స్పోర్ట్స్ స్కూళ్ల మెరుగుపడాలి...
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి...

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** తెలంగాణ క్రీడా పాఠశాలల్లో సమూల మార్పు జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర క్రీడ యువజన సర్వీసులు మరియు పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు హకీంపేటలోని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలను స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఈరోజు నుంచి ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల ఎంపికల ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ క్రీడా పాఠశాలలు హకీంపేట కరీంనగర్ అదిలాబాదుల లో క్రీడా పాఠశాల నిర్వహణలో సమూలమైన మార్పులు జరగాల్సిన అవసరం ఉందని మూడు నెలల్లో వీటి పనితీరును మెరుగుపరిచి చూపిస్తామని ఆయన ప్రకటించారు. క్రీడా పాట శాలల ఎంపికలో ఎటువంటి పైరవీలకు ఆస్కారం ఉండకూడదని, పాఠశాలల విద్యార్థుల ఎంపికలో ఎటువంటి ఒత్తిడిలు వచ్చిన పారదర్శకంగా వ్యవహరించి క్రీడల్లో ప్రతిభ ఉన్న వారిని ఎంపిక చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కరీంనగర్ అదిలాబాద్ లో ఉన్న పాఠశాలల కూడా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ సందర్భంగా విద్యార్థుల్లో తల్లిదండ్రులు అందరితో ఆయన మాట్లాడుతూ, ఎంపిక కానీ పిల్లలను క్రీడలకు దూరం చేయకుండా వారిని క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో క్రీడా పాఠశాలలు అకాడమీ లలో విద్యార్థుల ఎంపిక తర్వాత వారికి మెరుగైన శిక్షణ ఇచ్చే విధంగా కోచులు సిబ్బంది శ్రద్ధ వహించాలన్నారు. నూతన క్రీడా విధానం అనుసరించి అంచలంచలుగా కోచులు మరియు క్రీడా సిబ్బంది సంఖ్యను పెంచుకుంటూ పోవడమే కాకుండా , 



ప్రతి సంవత్సరం కోచులకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించి వారి పనితీరును మెరుగు పరుస్తామని అన్నారు. ఫలితాలు సాధించే కోచులను ప్రోత్సహిస్తూనే, ఫలితాలు తీసుకురాని, క్రీడా శిక్షకులను ఉపేక్షించబోమని ఆయన అన్నారు. ఇకముందు స్పోర్ట్స్ స్కూల్ లను అకాడమీ లను ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన స్పోర్ట్స్ స్కూల్ క్యాంటీన్, కిచెను ను పరిశీలించి మరింత శుభ్రతను పాటించాలని పిల్లలకు అందించే ఆహారం మరింత పరిశుభ్రంగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో పాటు లైన్లో నిలబడి, భోజనం తీసుకోవడమే కాకుండా వారితో కలిసి భోజనం చేశారు. ప్రతి 10 సంవత్సరాల నుండి క్రీడా శాఖ పనితీరు కుంటుపడిందని, సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అన్ని రంగాల్లో మాదిరిగానే క్రీడా శాఖలో మార్పు మొదలైందని, సీఎం రేవంత్ రెడ్డి గారి ఆలోచన అందుకొని క్రీడాభివృద్ధి కోసం శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి టీ మమత, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, స్పోర్ట్స్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాలు: హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి.



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్)** రాష్ట్రంలో మరో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ, రేపు (మంగళ, బుధ వారాల్లో) తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రం అంతటా ఆకాశం మేఘావృతమై ఉన్నదని పేర్కొంది. ఈ నెల 3, 4 తేదీల్లో వర్ష తీవ్రత మరింత పెరిగే అవకాశముందని చెప్పింది. కాగా నగరంలో గత రాత్రి భారీ వర్షం పడింది. పంజాగుట్ట, లక్డీకాపూల్, మలక్‌పేట, యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్, షేక్‌పేట, ఖాజాగూడ, మణికొండ, మేడ్చల్, సికింద్రాబాద్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, తదితర ప్రాంతాల్లో రహదారులపై భారీగా వరదనీరు నిలిచింది. లక్డీకాపూల్ ద్వారకా హొటల్ కూడలిలో నిలిచిన నీటిని హైడ్రా సిబ్బంది మ్యాన్‌హోళ్లలోకి మళ్లించారు. బలమైన ఈదురుగాలులవల్ల మణికొండ, అత్తాపూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

# టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనండి.



**ఆకాంక్ష న్యూస్/అనంతగిరి అరకు నియోజకవర్గం జూన్ 30 :-** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా పింఛన్ డబ్బులను ప్రతి నెల ఒకటో తేదీనే అందిస్తున్న విషయం తెలిసిందే. అవ్వ తాతలకు రూ.4000 వికలాంగులకు రూ.6000 మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల తదితర పెన్షన్లను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద రేపు అనగా జులై ఒకటో తేదీన పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కె ఎస్ ఎస్ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అన్ని కమిటీల్లో ఉన్న సభ్యులంతా మండలము, పంచాయితీ ల గ్రామాలలో పాల్గొని అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ డబ్బులను పంపిణీ చేయాల్సిందిగా కోరుతున్నాం

# బ్రెయిన్ డెత్ అయిన వ్యక్తి అవయవాలు దానం చేసిన గుంపుల గ్రామ కుటుంబం



**ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్):** మానవత్వం ముందే నిలబెట్టుకుంటూ, ఆస్తి, పాస్తి లేకపోయినా, మరో ముగ్గురి జీవితాలకు వెలుగు నింపిన సంఘటన ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో చోటు చేసుకుంది. గుంపుల గ్రామానికి చెందిన తుమ్మ రామకృష్ణ (56) జీవనోపాధి కోసం గోదావరిఖని జవహర్ నగర్‌లో నివాసముంటూ, టైలరింగ్ వృత్తిలో నిమగ్నమై జీవితం సాగిస్తున్నాడు. కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఆయనను బ్రెయిన్ డెత్‌గా ప్రకటించారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులు గొప్ప మానవీయత ప్రదర్శించి, వైద్యుల సూచన మేరకు అవయవ దానానికి అంగీకరించారు. జీవన్ దాన్ సంస్థ సమన్వయంతో రామకృష్ణ కాలేయాన్ని ఒక రోగికి, మూత్రపిండాలను మరో ఇద్దరికి దానం చేశారు. రామకృష్ణకు భార్య నిర్మల, కూతురు ప్రవళిక, కుమారుడు పృథ్వీరాజ్ ఉన్నారు. ఈ కుటుంబం తీసుకున్న ఉత్తమ నిర్ణయం పలువురికి ప్రాణవాయువు సమకూర్చింది. మానవత్వానికి ప్రతీకగా నిలిచిన తుమ్మ కుటుంబాన్ని స్థానికులు, వైద్య సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. రామకృష్ణ మృతి పట్ల వారు సంతాపం వ్యక్తం చేశారు.

# జూన్ నెలలో 85 శాతం బొగ్గు ఉత్పత్తి.




**ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్):** రామగుండం-3 ఏరియాలో జూన్ నెలలో బొగ్గు ఉత్పత్తి, రవాణా పనితీరు వివరాలను ఆ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ నెలకు 4.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించగా, 4.09 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 85 శాతం లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. అలాగే ఓవర్‌బర్డెన్ (మట్టి తవ్వకం) విషయంలో 31.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 20.53 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీయడం జరిగిందని, ఇది 65 శాతం పూర్తి అయినట్లుగా పేర్కొన్నారు. రవాణా పరంగా 5.41 లక్షల టన్నుల బొగ్గును గమ్యస్థానాలకు చేరవేసినట్లు తెలిపారు. వేర్వేరు గనుల వారీగా వివరాలను వెల్లడిస్తూ, ఓసీపీ-1 గనికి 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.23 లక్షల టన్నులు (80 శాతం), ఓసీపీ-2 గనికి 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.86 లక్షల టన్నులు (93 శాతం) ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ విజయవంతమైన ప్రగతికి కృషి చేసిన ఉద్యోగులకు అభినందనలు తెలుపుతూ, భవిషత్తులో మరింత చొరవతో పని చేయాలని ఆయన సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాల?, లక్ష్యాలను సురక్షితంగా సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

# ప్రైవేట్ పాఠశాలల అసంఖ్యాక అక్రమాలపై చర్యలు తీసుకోవాలని...

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ డిమాండ్




**గోదావరిఖని(ఆకాంక్ష న్యూస్) :** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని ప్రైవేటు పాఠశాలల్లో అనుమతులు, నిబంధనల ఉల్లంఘన, అధిక ఫీజులు, పుస్తకాల అమ్మకాలపై సమగ్ర సమాచారం కోసం ఆర్టీఐ ద్వారా అడిగామని నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ మహేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన తెలిపారు. గోదావరిఖని పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల విషయంలో నియంత్రణ లేకుండా వ్యవహరిస్తున్నాయని, తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెడుతున్నాయని ఆరోపించారు. పాఠశాలలోనే ప్రత్యేక బుక్ స్టాల్‌లు ఏర్పాటు చేసి అధిక ధరలకు పుస్తకాలు, స్పోర్ట్స్ యూనిఫామ్‌లు అమ్ముతున్నట్లు వెల్లడించారు. అంతేకాక, పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల లేవని పేర్కొన్నారు. తాగడానికి నీరు, శుభ్రమైన బాత్రూం, భోజన ఏర్పాట్లు లేవని, స్కూల్ పరిసరాల్లో డ్రైనేజీ, మురికినీళ్ల వల్ల విద్యార్థులు అనారోగ్యానికి లోనవుతున్నారని గౌడ్ వివరించారు. ఇంకా, పిల్లలకు సైకిల్ పార్కింగ్ షెడ్‌లు లేకపోవడం, బస్సు ఛార్జీల పేరుతో వేరు ఫీజులు వసూలు చేయడం, పెట్రోల్, డీజిల్ పెరిగినదన్న నెపంతో అధిక రుసుములు తీసుకుంటున్న విషయాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మండల విద్యాధికారికి ఆర్టీఐ ద్వారా అధికారిక సమాచారం కోరుతూ దరఖాస్తు చేసామని, అనుమతులు లేని స్కూళ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని, పర్మిషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టకపోతే, పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

# కొమ్మారెడ్డి స్కూల్ లో ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు



**బంటుమిల్లి, ఆకాంక్ష:** మంగళవారం కొమ్మారెడ్డి పాఠశాలలో బెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ 143 వ జయంతి సందర్భంగా నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా 1 వ %ಡ% 2 వ తరగతుల విద్యార్థులు డాక్టర్స్ వేషధారణలో అందరిని అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ శ్రీ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జీవితం గురించి, వైద్య వృత్తి గొప్పతనం గురించి, వైద్యులు ఈ సమాజానికి చేసే సేవను వివరించారు. వైద్యోనారాయణోహరి అని మన ప్రాచీన గ్రంథాలలో చెప్పబడిందని , డాక్టర్స్ ఈ సమాజంలో దైవ సమానులుగా చూడబడుతున్నారని అని తెలియచేశారు. ఈ కార్యక్రమం ప్రీ- ప్రైమరీ ఇంచార్జ్ శ్రీమతి పి. వెంకట లక్ష్మి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీ కొమ్మారెడ్డి కిషోర్ గారు, స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ శ్రీమతి కె. యస్. వి. జి. శోభ గారు, వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి గారు, స్కూల్ %ఎ.వీ%. ఎన్. శ్రీనివాసరావు గారు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టండి

## అధికారులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశం



**ఏలూరు,ఆకాంక్ష:** ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులు ఆదేశించారు.ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజల నుంచి ఎంపీ మహేష్ కుమార్ అర్జీలు స్వీకరించారు. పలువురు వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీ మహేష్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు. ప్రజలు చెబుతున్న సమస్యలను ఎంపీ మహేష్ కుమార్ సావధానంగా విని, కొన్నింటికి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించారు.గ్రామాల్లో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల మంజూరుకు అంచనాలు రూపొందించి ప్రతిపాదనల నివేదికలు సిద్ధం చేయాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. ప్రజలు తనకు అర్జీల రూపంలో సమర్పించిన సమస్యలను పరిష్కరించిన అనంతరం వాటి నివేదికలను తనకు సమర్పించాలని ఎంపీ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. అలాగే తాను పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనే సందర్భాల్లో తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగంలో అర్జీలు అందజేయాలని ఎంపీ మహేష్ కుమార్ ప్రజలకు సూచించారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య మెరుగుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాలకు తాగునీటి పైపులైన్లలోకి మురుగు చేరి కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున తాగునీటిని క్లోరినేషన్ చేసి ప్రజలకు సరఫరా చేయాలని అధికారులకు సూచించారు.

# తనకల్లు హాస్పిటల్ లో ఘనంగా జాతీయ డాక్టర్స్ డే కార్యక్రమం





**తనకల్లు, ఆకాంక్ష:** తనకల్లు మండలం 30 పడకల హాస్పిటల్ నందు జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు అనంతరం కేక్ కట్ చేసి, డాక్టర్ల ను శాలువలతో ఘనంగా సన్మానించారు ప్రపంచవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషమని డాక్టర్లే దేవుళ్ళు, వారి సేవలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, సూపర్డెంట్ డాక్టర్ విజయకుమార్ భాస్కర్ నాయక్ రమేష్ బాబు, సులోచన, షాదియా, కో క్కంటి డాక్టర్ ధర్మరాజు,అగ్రికల్చర్ ఏవో భారతి, ఆర్ఎంపీ, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, డాక్టర్లు,భాస్కర్, విశ్వనాథ్, కృష్ణమూర్తి,ఖాదర్ వలీ, కుల్లయప్ప,అబ్దుల్, సిస్టర్స్, ఆశా వర్కర్స్, శానిటైజర్స్ వర్కర్స్ 108 వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం, ఆకాంక్ష:** జిల్లాలో రాబోయే సంవత్సరంలో 10 వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రధానోపాధ్యాయులకు , ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గూడూరు, పెడన, మచిలీపట్నం మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత గూడూరు మండలం లేళ్ల గరువు, కప్పలదొడ్డి గ్రామాలను, పెడన మండలంలో నందమూరు గ్రామం, మచిలీపట్నం మండలంలో గోకవరం గ్రామం సందర్శించారు.ఆయా గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం ఎలా అమలు అవుతుంది, రీ సర్వే కార్యక్రమం ఏ విధంగా జరుగుతోంది అనే అంశాల పైన జిల్లా కలెక్టర్ పరిశీలన జరిపారు.మధ్యాహ్నం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలికలతో మధ్యాహ్నం భోజన పథకం గురించి విచారించి వారితో కలసి నేలపై కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. రోజు భోజనం ఎలా ఉంటుంది, బాగుంటుందా లేదా చిక్కి రాగి జావా ఇస్తున్నారా లేదా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామమా లేదా ఎక్కడినుండి వస్తారని కలెక్టర్ వారిని అడగగా వారు పక్కనున్న గ్రామాల నుండి సైకిల్ పై వస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏమవుతారని అడగగా డాక్టర్ అవుతామని కొందరు బాలికలు చెప్పారు.బాగా ఇష్టపడి చదువుకొని మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ వారికి ఉద్బోధించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, ఈ సంవత్సరం పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం ఎంత సాధించారు, అత్యున్నత మార్కులు ఎన్ని వచ్చాయని, వచ్చే సంవత్సరానికి మరింత మెరుగ్గా ఫలితాలు సాధించేందుకు ఏ విధంగా ప్రణాళిక సిద్ధం చేశారని ప్రధానోపాధ్యాయురాలను సుధారాణిని అడిగారు.అందుకు ఆమె సమాధానం చెబుతూ పాఠశాలలో 270 మంది విద్యార్థులు ఉన్నారని, ఈ సంవత్సరం 90 శాతం ఫలితాలు సాధించారని, పదిమంది విద్యార్థులు సప్లిమెంట్ పరీక్షలు రాయగా నలుగురు ఉత్తీర్ణులు అయ్యారన్నారు. పాఠశాలలో 584 మార్కులు అత్యధికంగా వచ్చాయని, మరో పదమూడు మంది విద్యార్థులకు 500 మార్కులకు మించి వచ్చాయన్నారు. ఈసారి 595 మార్కులు వచ్చే విధంగా కృషి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సబ్జెక్టుల వారీగా పరీక్షలు పెడుతూ విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని కలెక్టర్కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ బాగా చదువుతున్న వారిని ఒక కేటగిరీగా వేరుచేసి వారిపై ప్రత్యేక దృష్టి సారించి మరింత ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ పెడన మండలం నందమూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ లో భాగంగా అంగన్వాడి కేంద్రాలు, ప్రార్థన మందిరాలు ఎలా ఉన్నాయి? వాటి వద్ద మరుగుదొడ్లు గాని ఇంకుడు గుంతలు గాని కాంపోస్టు గుంతలు గాని ఉన్నాయా లేదా, చెత్తాచెదారాలు వేయుటకు తడి చెత్త పొడి చెత్త బుట్టలు గాని అందుబాటులో ఉంచారా లేదా అనే వివరాలను పంచాయతీ కార్యదర్శి జానకి లక్ష్మీని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చెక్లిస్ట్ ప్రకారం అన్ని వసతులు ఉన్నాయా లేదా గమనించుకొని, లేని వాటిని వెంటనే సమకూర్చాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.తదుపరి కలెక్టర్ మచిలీపట్నం మండలం గోకవరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడ జరిగిన రి సర్వే వివరాలను మండల సర్వేయర్ రాజబాబును, గ్రామ సర్వేయర్ విజయలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సర్వే పూర్తయిందని, వీఎస్ లాగిన్ లో వివరాలు ఉన్నాయని వారు కలెక్టర్కు వివరించారు. దీంతో జిల్లా కలెక్టర్ 5 శాతం మించి ఎక్కడైనా తేడా వచ్చిందా అంటూ ఆ ప్రాంత తులనాత్మక పట్టిక (కంపారిజన్ స్టేట్మెంట్ )వివరాలు అడగగా అవి వారు చూపకపోవడంతో జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆ పట్టికను తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజ్, డి ఎల్ డి ఓ పద్మావతి, డి ఎల్ పి ఓ రజావుల్లా, గూడూరు తహసిల్దారు రాజ్యలక్ష్మి ,ఎంపీడీవో కేవీ రామకృష్ణ, మచిలీపట్నం తహసిల్దార్ నాగభూషణం, గూడూరు కప్పలదొడ్డి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు బట్ట తోట శివకృష్ణ, లేళ్ళ గరువు సర్పంచ్ మానస, నందమూరు సర్పంచు పరస నరసింహ రావు పలువురు ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# టీడీపీ అంటేనే గుడ్ గవర్నర్స్

## అవగాహనా సదస్సులో పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్

- వైఎస్సార్సీపీ పాలనలో బ్యాడ్ గవర్నర్స్ను చూశాం
- టీడీపీ చేసిన అభివృద్ధిని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు నాశనం చేస్తున్నాయి
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**పటమట, ఆకాంక్ష:** తెలుగుదేశం పార్టీ అంటేనే గుడ్ గవర్నర్స్ అని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, కృష్ణాజిల్లా కో%-%ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ నెట్టం రఘురామ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో బ్యాడ్ గవర్నర్స్ ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలు చూశారని అన్నారు.తూర్పు నియోజకవర్గపరిధిలోని గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కళ్యాణ మండపంలో సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరించే కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు అవగాహనా సదస్సు మంగళవారం సాయంత్రం జరిగింది.తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, కృష్ణా జిల్లా కో%-%ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ నెట్టం రఘురామ్ మాట్లాడుతూ గుడ్ గవర్నర్స్ అంటే ఏమిటీ బ్యాడ్ గవర్నర్స్ అంటే ఏమిటో రాష్ట్ర ప్రజలకు అనుభవం అయ్యిందన్నారు. వైఎస్సార్సీపీ ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య యుతంగా ప్రజలకు నచ్చే విధంగా పాలన సాగించామని చెప్పారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ప్రభుత్వం అంటే ఎలా ఉండాలి, ప్రజాస్వామ్య యుతంగా ఎలా పాలన చేయాలి అనే విషయాలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి తెల్సునని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో చేసిన అభివృద్ధిని తర్వాత అధికారంలోకి వచ్చిన పార్టీలు నాశనం చేస్తున్నాయని చెప్పారు. 1983వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందని, 1985లో టీడీపీ ప్రభుత్వాన్ని పడేశారని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం ద్వారా మళ్ళీ ఎన్టీఆర్ టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 1989లో టీడీపీ ఓడిపోవడంతో రాష్ట్రం మళ్ళీ అంధకారంలోకి వెళ్ళిందని, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగించిందన్నారు. 1994వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అఖండ మెజార్టీతో గెలిచిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రంలో అభివృద్ధిని చూశామన్నారు. ఇప్పుడు హైదరాబాద్లో ఆ అభివృద్ధిని దేశం మొత్తం చూస్తోందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో జరిగిన అభివృద్ధిలో హైదరాబాద్లో జరిగిన అభివృద్ధిని సువర్ణ అక్షరాలతో రాయవచ్చునన్నారు. 2004 సంవత్సరంలో మళ్ళీ ప్రజలు మోసపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో చెప్పలేనంత స్థాయిలో అవినీతి చేశారన్నారు. జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ పేరుతో వైఎస్.రాజశేఖర్రెడ్డి అవినీతి భారీ స్థాయిలో చేశారని చెప్పారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. పోలవరం అనుమతులు లేకుండా మెయిన్ డ్యామ్ లేకుండా కాలువల తవ్వకాలకు కాంట్రాక్టర్లకు రూ. 9 వేల కోట్లు మొబలైజేషన్ అడ్వాన్సులను వైఎస్.రాజశేఖర్రెడ్డి అప్పగించారన్నారు. నేటి నుంచి సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో నిర్వహించనున్న కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ప్రతి రోజూ బూత్ పరిధిలోని 60 మంది సభ్యులను కలిసి తెలియజేయాలన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలిఅడుగు మంచి కార్యక్రమం అని అన్నారు. కుటుంబ సాధికార సారదులు వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ హాయంలో చేసిన అభివృద్ధి గురించి విపులంగా తెలియజేయాలన్నారు. ప్రస్తుతం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి చెప్పడంతో పాటుగా భవిష్యత్తులో అమలు చేసే సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించను రూ.3 వేలు నుంచి ఒక్క సారిగా రూ.4 వేల పెంచామన్నారు. రూ.34 వేల కోట్లు ఫించన్ల కోసం ఖర్చు చేశామన్నారు. దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ సిలెండర్లు ఇచ్చామన్నారు. తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ.15 వేలు చొప్పున 67 లక్షల మందికి ఇచ్చామన్నారు. ఆగష్టు 15వ తేది నుంచి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం పథకం ప్రారంభం కానుందని, అన్నదాతసుఖీభవ, బీసీలకు రక్షణ చట్టం కూడా త్వరలో అమలు చేయనున్నామని అన్నారు. కుటుంబసాధికార సారధులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. కింది స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు నియోజకవర్గ వెలగపూడి శంకర్బాబు, ఎర్రబోతు రమణ, పరుచూరి ప్రసాద్, వల్లభనేని సతీష్, కార్పోరేటర్లు పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్,జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, చెన్నుపాటి కాంతిశ్రీ, ఎస్ ఫిరోజ్, గుండు శ్రీను, తూర్పు నియోకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్లతో పాటుగా అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# నేను సైతం" అనే భావనతో కలెక్టివ్ లీడర్‌షిప్‌లో నన్ను ఆదరించాలి.

## పేరులేని పేపర్లతో సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేస్తే వారిపై క్రిమినల్ కేసులు...

- భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో మంచి భవిష్యత్తు ఉంది....
- పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తా...
- దమ్ముంటే నన్ను ఎదిరించి పోరాడండి...
- భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్....



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షుడుగా ఎన్.రాంచందర్ నియమితులైనారు. ఈజరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ మీరు "నేను సైతం" అనే భావనతో కలెక్టివ్ లీడర్‌షిప్‌లో నన్ను ఆదరించాలి. నా నిర్ణయాలు వ్యక్తిగతంగా ఉండవు. అందరి నిర్ణయాలు తీసుకుని నేను అమలు చేయబోతున్నాను.భారతీయ జనతా పార్టీకి తెలంగాణలో మంచి భవిష్యత్తు ఉంది.కొందరు సోషల్ మీడియాలో బిజెపి పై, నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దమ్ముంటే నన్ను ఎదిరించి పోరాడండి.పేరులేని పేపర్లతో సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేస్తే వారిపై క్రిమినల్ కేసులు వేసి జైలుకు పంపిస్తాం. లీగల్ యాక్షన్ టుంది.మనమంతా క్రమశిక్షణతో బిజెపిని ముందుకు తీసుకెళ్లాలి. బిజెపి సిద్ధాంతాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగించాలి. జాతీయ, రాష్ట్ర నేతల మార్గదర్శనంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను. కానీ రాంచందర్ రావు అనే వ్యక్తి సౌమ్యుడు కాదు. 14 సార్లు జైలుకు వెళ్లినవాడిని. సిద్ధాంతం కోసం పోరాడినవాడిని. విద్యార్థుల కోసం లాఠీచార్జ్ లు ఎదుర్కొన్నాను. పోలీసులు చేసిన లాఠీచార్జ్ లో నా చేయి విరిగింది.సిద్ధాంతం కోసం, కార్యకర్తల కోసం త్యాగం చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. అగ్రెసివ్ అంటే సిద్ధాంతంపై నమ్మకంతో ముందుకు వెళ్లడం.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తాం.నేను విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు చేశాను. అడ్వకేట్ల కోసం, విద్యార్థుల కోసం పోరాడాను. ఇప్పుడు తెలంగాణ ప్రజల కోసం పోరాడతాను. జనసంఘ్ నుంచి భారతీయ జనతా పార్టీ వరకు... అనేక దశల్లో కార్యకర్తల త్యాగాలు, నిరంతర శ్రమ ఫలితంగా బిజెపి దేశంలో అతిపెద్ద, బలమైన పార్టీగా ఎదిగింది. క్రమశిక్షణ, సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఈ స్థాయికి వచ్చాం. ఇప్పుడు మనందరి లక్ష్యం %-% బిజెపిని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడం.ఈ సందర్భంగా ఒక సంఘటన గుర్తు చేసుకోవాలి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలులో బిజెపి ఏర్పడే ముందు, జనసంఘ్ తరఫున ఓ అభ్యర్థి పోటీ చేశారు. ఆయనకు దాదాపు వెయ్యి ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికలో కమ్యూనిస్టు పార్టీ గెలిచింది. అయినప్పటికీ, జనసంఘ్ అభ్యర్థి తరఫున కార్యకర్తలు పార్టీ కార్యాలయం ముందు బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు.అప్పట్లో జనసంఘ్ నాయకులని ఆ సంబరాలపై ప్రశ్నించగా "గత ఎన్నికల్లో 300 ఓట్లు వచ్చాయి, ఈసారి వెయ్యి వచ్చాయి. పార్టీ ఎదుగుతోంది. బలోపేతమవుతోంది. అందుకే ఈ ఆనందం అని సమాధానమిచ్చారు.అలాంటి స్థితి నుంచి బిజెపి తెలంగాణలో 8 మంది లోక్‌సభ సభ్యులు, 8 మంది ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ సభ్యుడు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్న స్థాయికి ఎదగడం గర్వకారణం.అప్పట్లో బిజెపి అంటే చాలామందికి తెలియని పరిస్థితి. నేను యువమోర్చా కార్యకర్తగా ఉన్నప్పుడు నల్గొండ జిల్లాలో సభ్యత్వ నమోదు కోసం సైకిల్‌పై డబుల్స్ జర్నీ చేసి పార్టీ కోసం పనిచేశాను.విద్యార్థి పరిషత్‌లో ఉన్నప్పుడు హైదరాబాద్ నుంచి బస్సుల్లో కరీంనగర్, మెట్‌పల్లికి వెళ్లి సభ్యత్వ సేకరణ కోసం ప్రయాణించేవాళ్లం.ఈరోజు బిజెపి ఈ స్థాయికి వచ్చిందంటే, దానికి కార్యకర్తల త్యాగాలు, నాయకుల కృషి, శ్రమ కారణం.డీఎస్పీ రెడ్డి, చలపతి రావు, వి. రామారావు, బండారు దత్తాత్రేయ , విద్యాసాగర్ రావు, డాక్టర్ కె. లక్ష్మణ్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు. బిజెపి పార్టీ ఎదుగుదలలో ఇంతమంది రాష్ట్ర అధ్యక్షుల, నాయకుల కృషి, శ్రమ ఉంది.గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పరిపాలిస్తోంది. ఆయనతో పాటు అమిత్ షా గారు, జేపీ నడ్డా గారు, బీఎల్ సంతోష్ ఆశీర్వాదం కూడా మనకు లభిస్తోంది. తీయ నాయకులతో పాటు, రాష్ట్రస్థాయిలో కిషన్ రెడ్డి, డా. కె. లక్ష్మణ్ , బండి సంజయ్ వంటి నేతల సహకారంతో నాకు ఈ బాధ్యత లభించింది.14 కోట్ల సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అయిన బిజెపిలో తెలంగాణ రాష్ట్ర శాఖకు నేను అధ్యక్షుడిగా ఎన్నికవడాన్ని నేను గర్వంగా భావిస్తున్నాను. అయినప్పటికీ, నేను నా మనసులో పార్టీ కార్యకర్తగానే పనిచేస్తాను. బిజెపిలో కలెక్టివ్ లీడర్‌షిప్ ఉంటుంది.గతంలో నల్లగొండ జిల్లాలో మైసయ్య గౌడ్ అనే కార్యకర్తను నక్సలైట్లు హత్య చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కృష్ణవర్ధన్ రెడ్డి గారు, చంద్రారెడ్డి గారు నక్సలైట్ల బుల్లెట్లకు బలయ్యారు.నేటి బిజెపి నాయకులు మనోహర్ రెడ్డి గారు, కాసం వెంకటేశ్వర్లు, దుగ్యాల ప్రదీప్ కుమార్ గారు, ధర్మారావు గారు, నేనూ అందరం కలిసి నక్సలైట్లతో పోరాడి ఏబీవీపీని గెలిపించుకున్నాం. ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీని గొప్ప స్థాయిలో నిలబెట్టడం జరిగింది. బిజెపి అనేది క్యాడర్ బేస్డ్ పార్టీ, మాస్ బేస్డ్ పార్టీ, ఐడియాలజికల్ బేస్డ్ పార్టీ.తెలంగాణలో గోల్కొండ ఖిల్లాపై బిజెపి జెండా ఎగురవేయాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి. బిజెపిలో కొత్త, పాత అనే తేడా ఉండదు. మన ఇంట్లో బాబు పుట్టినా, పాప పుట్టినా పుట్టిన రోజునుంచే వారు కుటుంబ సభ్యులవుతారు. అదే బిజెపిలోనూ వర్తిస్తుంది.నది ప్రవహించాలి. కొత్తనీరు రావాలి. కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి బిజెపిని బలోపేతం చేయాలి.తెలంగాణ యువత రాజకీయాల్లోకి రావాలి. యువతలో ఉన్న చైతన్యాన్ని బిజెపి లోకి తేవాలి. యువకులు, మహిళలు బిజెపి లో చేరాలి.భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలి. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకురావాలి. బిజెపి వైపు రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. పంచాయత్ నుంచి పార్లమెంట్ వరకూ బిజెపి గెలవాలి.బీఆర్ఎస్ పార్టీ వాట్సాప్ యూనివర్సిటీతో, కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీతో ట్రోలింగ్ చేస్తోంది.ట్రోలింగ్ చేసేవారు చేసుకుంటారు.

# నిర్దేశిత పనివేళలు ముగిసిన తర్వాత అదనంగా పని చేయొద్దు

## ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఉద్యోగులకు ఇన్ఫోసిస్ ఈమెయిల్స్ ద్వారా సందేశం....



న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : దేశం పురోగతి సాధించాలంటే యువత 70 గంటలు పని చేయాల్సిందేనని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో పని గంటలపై ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు తాజాగా కీలక సూచన చేసింది. నిర్దేశిత పనివేళలు ముగిసిన తర్వాత అదనంగా పని చేయొద్దని ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఉద్యోగులకు ఈమెయిల్స్ ద్వారా సూచిస్తోంది.ఉద్యోగులు అదనపు పని గంటలు, ఒత్తిడి, నిద్రలేమి కారణంగా అనారోగ్యం బారిన పడుతున్నట్లు సంస్థ గుర్తించింది. ఈ మేరకు ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటూ కీలక సూచన చేసింది. ఇన్ఫోసిస్ ప్రస్తుతం హైబ్రిడ్ పద్ధతిని అవలంభిస్తోంది. దీని ప్రకారం ఇన్ఫీ ఉద్యోగులు నెలకు పది రోజులు ఆఫీసుకు రావాల్సి ఉంటుంది. ఉద్యోగులు వారంలో ఐదు రోజులు.. రోజుకు సగటున 9:15 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. అంతకంటే ఎక్కువ సమయం పనిచేస్తున్న వారిని హెచ్ఆర్ విభాగం గుర్తించి వారికి వ్యక్తిగతంగా ఈమెయిల్స్ పంపుతోంది. ముఖ్యంగా రిమోట్‌గా పనిచేస్తున్న వారికి ఏ రోజు ఎన్ని గంటలు పనిచేసిందీ ఈమెయిల్‌లో పేర్కొంటోంది. పనివేళలు ముగిసిన వెంటనే విశ్రాంతి తీసుకోవాలని, పని మధ్యలో విరామం తప్పనిసరి అని ఆ మెయిల్స్‌లో సూచిస్తోంది. పని గంటల తర్వాత ఆఫీస్ పనులకు దూరంగా ఉండాలని స్పష్టం చేస్తోంది. నారాయణమూర్తి వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ ఉద్యోగుల వ్యక్తిగత ఆరోగ్యం, వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై ఇన్ఫీ ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చ

**దాదాపు 100 మంది ఎమ్మెల్యేలు శివకు మార్‌కు మద్దతు.**

బెంగుళూ (ఆకాంక్ష న్యూస్) : ముఖ్యమంత్రి మార్పుపై దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తోంది. ముఖ్యమంత్రి పీఠంపై డీకే శివకుమార్ సీఎం సిద్ధరామయ్య ఇద్దరూ చెరో రెండున్నరేళ్లు ఉంటారని సమాచారం. ఈ క్రమంలో అక్టోబర్‌లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని కొందరు కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా చెబుతున్నారు. ఈ వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి, ఆ పార్టీ జనరల్ సెక్రటరీ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా కర్ణాటక పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన పార్టీ ఎమ్మెల్యేలతో కూడా సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ గందరగోళం వేళ ఉప ముఖ్యమంత్రి డీకేకి సన్నిహితుడిగా పేరొందిన ఓ ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మెజారిటీ ఎమ్మెల్యేలు 'మార్పు' కోరుకుంటున్నట్లు చెప్పారు. దాదాపు 100 మంది ఎమ్మెల్యేలు శివకుమార్‌కు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. 'నేను ఒక్కడిని కాదు.. మెజారిటీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి మార్పు కోరుకుంటున్నారు. 100 మందికిపైగా ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌కు మద్దతు ఇస్తున్నారు. వారిలో చాలా మంది మార్పు కోసం ఎదరుచూస్తున్నారు. మంచి పాలన కోరుకుంటున్నారు. సిద్ధరామయ్యను తొలగించి.. డీకే శివకుమార్‌ను సీఎంని చేయాలి. ఆయన పార్టీ కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. కేపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పార్టీ అభివృద్ధి అందరూ చూశారు. అందుకే మెజారిటీ ప్రజలు ఆయన్నే సీఎంగా కోరుకుంటున్నారు. ముఖ్యమంత్రి మార్పు అంశం గురించి నేను సుర్జేవాలాతో మాట్లాడతాను. ఇప్పుడు మార్పు జరగకపోతే.. 2028లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని నిలుపుకోలేదు. ప్రస్తుతం పార్టీ ప్రయోజనాల దృష్ట్యా సీఎం మార్పు చాలా అవసరం' అని అన్నారు.



# కిషన్‌రెడ్డి మాట్లాడే ప్రతి మాట.. కెటిఆర్ ఆఫీసు నుండి వచ్చే ప్రెస్‌నోటే..

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు...



హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను బతికించే పనిలో కిషన్‌రెడ్డి ఉన్నారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మంగళవారం సిఎం రేవంత్ మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి మాట్లాడే ప్రతి మాట.. కెటిఆర్ ఆఫీసు నుండి వచ్చే ప్రెస్‌నోటేనని అన్నారు. "తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై మేం కిషన్‌రెడ్డి దగ్గరికి వెళ్తే.. ఆయన ఎప్పుడూ మమ్మల్ని కేంద్ర మంత్రి దగ్గరికి తీసుకుపోలేదు. మేం పోతే.. మాకంటే ముందు రోజే ఆయన మంత్రులను కలుస్తున్నారు. కిషన్‌రెడ్డి తీరు అనుమానాలు కలిగిస్తున్నాయి. రాష్ట్ర నీటి హక్కులను కాపాడటంలో పోరాడుతునే ఉంటాం. రాజకీయంగా, న్యాయపరంగా పోరాడుతాం" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్...

## జులై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియూసీ పిలుపు



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) :సింగరేణి ఆర్జీ-3 ఓసిపి-1లో పనిచేస్తున్న ప్రైవేట్ హెచ్‌డీ కంపెనీ కాంట్రాక్టు కార్మికులకు సంస్థ కాలపరిమితి ముగిసిన తరువాత కూడా చట్టబద్ధంగా ఇవ్వాల్సిన ప్రయోజనాలు అందకపోవడంతో మంగళవారం ఏఐటియుసీ ఆధ్వర్యంలో ఆర్జీ-3 జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసీ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి మాట్లాడుతూ, "కార్మికుల హక్కులను రక్షించాల్సిన బాధ్యత కంపెనీలపైనే ఉంటుంది. కాంట్రాక్టు ముగిసిందని బెనిఫిట్స్ ఇవ్వకుండా వదిలేయడం అన్యాయం" అని పేర్కొన్నారు.అదే విధంగా దేశ వ్యాప్తంగా జూలై 9న జరగనున్న సమ్మెలో కార్మికులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ ఉపాధ్యక్షుడు ఎంఏ గౌస్, నాయకులు మార్త సతీష్ తదితరులు పాల్గొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు న్యాయమైన బెనిఫిట్స్ కల్పించేవరకు పోరాటం కొనసాగుతుందని ఏఐటియుసీ స్పష్టం చేసింది.

# ఒడిశా రాష్ట్రం లో ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోలు మృతి



భువనేశ్వర్(ఆకాంక్ష న్యూస్) :ఒడిశా రాష్ట్రం కందమూల్ జిల్లా బిలిగూడోలలో ఎన్‌కౌంటర్ జరిగింది. సుఖలాడ గ్రామ శివారులో మావోయిస్టులు-భద్రతా సిబ్బంది మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోలు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి భారీగా పోలీసులు మందుగుండు సామాగ్రి, రైఫిళు ్ల, పిస్టోల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన మావోలు చందన్, మంకుగా గుర్తించారు.

# ఆంధ్రప్రదేశ్ లో బిజెపిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతా...



అమరావతి(ఆకాంక్ష న్యూస్) : ఆంధ్రప్రదేశ్ లో బిజెపిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతానని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పి.వి.ఎన్ మాధవ్ తెలిపారు. పదవి అనేది గొప్పస్థానం కాదని, అదొక బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ.. కార్యకర్త గర్వపడేలా బిజెపిని తీర్చిదిద్దుతానని తెలియజేశారు. తన చిన్న వయసులో దేశంలో ఎమర్జెన్సీ విధించారని, ఎమర్జెన్సీ సమయంలో తన తల్లితో పాటు తాను జైలుకెళ్లాను అని ఆవేదనను వ్యక్తం చేశారు. అందరితో కలిసి బిజెపిని బలంగా మారుస్తాం అని మాధవ్ పేర్కొన్నారు.

# ఐటిడిఏ ఎదుట నిరసన తెలిపిన ఆదివాసీ సంక్షేమ పరిషత్




**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జులై 1** ఐటీడీఏ రంపచోడవరం ఎదుట నిరసన అనంతరం పిఓ గారికి వినతి పత్రం. ఆదివాసీ సంక్షేమ పరిషత్ (274/16) ఆధ్వర్యంలో ఐటీడీ ఎదుట నిరసన తెలియజేసి ప్రజా గ్రీవెన్స్ నందు ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వారికి అక్రమ కట్టడాల కూల్చివేత ప్రక్రియలో జరుగుతున్న అవకతవ కాలపై మరియు అక్రమ మైనింగ్ పై, గిరిజనఏతరుల భూ ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ గౌరవ న్యాయస్థానాల ఉత్తర్వులు మేరకు, ప్రభుత్వ జీవోలు ఆదేశాల మేరకు అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని 1/70 చట్టం మరి ఇతర ఏజెన్సీ చట్టాలు ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలోకి వలసలు వచ్చి ఏజెన్సీ ప్రాంతాన్ని మొత్తం ఆక్రమించుకొని ప్రభుత్వ ఆదివాసి భూములను దురాక్రమంగా కబ్జా చేసి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు వ్యవసాయాలు చేస్తున్న నాన్ ట్రైబలస్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంపచోడవరం డివిజన్లో అడ్డతీగల మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా కొసరి కొసరుగా అక్రమ కట్టడాలు కూల్చారని, అలాగే దేవి పట్నం లోని ఇందుకూరుపేట, రాజవోమాంగి మండల కేంద్రం, వై రామవరం మండల కేంద్రంలో అక్రమాలు కూల్చడానికి మార్కింగ్ వేసి అక్రమ కట్టడాలు కూల్చకుండా నాన్ ట్రైబలస్ నుండి స్థానిక పంచాయితీ మరియు రెవెన్యూ అధికారులు మరి కొంతమంది రాజకీయ నాయకులు డబ్బులు వసూలు చేసి కూల్చే ప్రక్రియను నిలుపుదల చేశారని ఈ విషయంపై స్థానిక అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిఓ ని, ప్రభుత్వాన్ని కోరారు. డివిజన్లో మరికొన్ని ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు గుర్తింపు ప్రక్రియ అసలు మొదలు కాలేదని తెలిపారు. అక్రమ కట్టడాలు కూల్చివేత మారేడుమిల్లిలో ఒకలాగా రంపచోడవరంలో ఒకలాగా అడ్డతీగలలో ఒకలాగా కూల్చారని ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని ఎవరికి నచ్చినట్లు వాళ్ళు కూల్చే ఇంకా కోర్టు ఆదేశాలకు, ప్రభుత్వ ఉత్తర్వులకు గౌరవం ఎక్కడదని, ఇదంతా కూడా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించిన ప్రతి అధికారిపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక రంపచోడవరం డివిజన్లో పలు అక్రమ మైనింగ్ ల పై ముఖ్యంగా రంపచోడవరం మండలం నరసాపురం గ్రామంలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ పై పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది. నర్సాపురం మెటల్ క్వారీ సుమారు పది ఎకరాలు ఉంటుందని అక్కడ 2019 నుంచి ఇప్పటికి అక్రమ మైనింగ్ కొనసాగుతుందని కొవ్వూరు కు చెందిన ఓ గిరిజనయేతరులు స్థానికంగా బినామీలను పెట్టి ఎటువంటి లైసెన్సులు లేకుండా ఎన్ ఓసీలు లేకుండా కోట్లాది రూపాయలు మైనింగ్ను ప్రభుత్వానికి టాక్స్ కట్టకుండా అటు గ్రామ అభివృద్ధికి ఎటువంటి నిధులు చెల్లించకుండా అక్రమంగా దండుకుంటున్నారని, అసలు ఆ క్వారీలకి చట్టపరంగా నిబంధన ప్రకారం ఎటువంటి బ్యాంక్ అకౌంట్ లేదని దీని మూలాన నిధులు దుర్వినియోగం జరుగుతుందని ఆ క్వారీపై ఇప్పటివరకు ఎటువంటి దర్యాప్తు జరగలేదని పిఓ కి తెలియజేశారు. దీనిపై పిఓ స్పందిస్తూ తక్షణమే ఎంక్వైరీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలియజేశారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాలు అమలు అవ్వాలన్న, హక్కులు దక్కాలన్న ఆదివాసీలు మేలుకోవాలని, పార్టీలతో సంబంధం లేకుండా ఉద్యమిస్తేనే రాజ్యాంగ పలాలను పొందగలమని తెలియజేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రమ కట్టడాల కూల్చివేత ఆగకుండా ముందుకు సాగాలంటే గ్రామస్థాయి నుంచి ఉద్యమం మొదలు అవ్వాలని లేకుంటే స్థానిక ప్రభుత్వా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు నాన్ ట్రైబల్స్ కి కొమ్ముకాస్తూ ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తారని తెలియజేశారు. ఇటువంటి ఆదివాసి ద్రోహులు వలనే మొదటిలో అక్రమ కట్టడాలు కూల్చివేత వేగంగా ఉన్నత అధికారులు చేపడుతుంటే, అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియ ను తూతూ మంత్రంగా కొనసాగే విధంగా రాజకీయం చేయడం వలన తూతూ మంత్రంగా అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియ కొనసాగిందని అన్నారు. గిరిజనయేతర్లకు కొమ్ముకాస్తున్నటువంటి ప్రజా ప్రతినిధులు, స్తానిక అధికారులు ఆదివాసి ద్రోహులని విమర్శించారు. భూకబ్జాలకు పాల్పడేవారు అంతకులతో సమానమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, కానీ ప్రభుత్వాలు ఆదేశాల మేరకు స్థానిక అధికారులు పనిచేయకపోవడం సిగ్గుచేటని స్వయంగా ముఖ్యమంత్రి భూ అక్రమాలపై ఉక్కు పాదం మోపాలని చెప్తా ఉంటే ఏజెన్సీ ప్రాంతంలో మాత్రం 1/70 చట్టాన్ని అమలు చేయకుండా ఏజెన్సీ చట్టాలను నాన్ ట్రైబల్స్ కి తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. ఆదివాసి చట్టాలు కేవలం పేపర్ చట్టాలుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా న్యాయస్థానాలు, ప్రభుత్వ జీవోలు ఆదేశాల మేరకు మరియు ఏజెన్సీ చట్టాలు నిబంధనల మేరకు ఏజెన్సీ ప్రాంతంలోని భూ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియ అన్ని ప్రాంతాల్లో వేగవంతం అవ్వాలని, కొలతలతో సంబంధం లేకుండా అన్ని అక్రమ కట్టడాలు కూల్చివేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకుంటే ఆదివాసులే అక్రమ కట్టడాలు కూల్చివేతకు పూనుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, డివిజన్ అధ్యక్షులు మోడీది నూకరాజు, డివిజన్ నాయకులు పీట ప్రసాద్, చోడి ఏడుకొండల దొర, కంగాల అబ్బాయి దొర, కడబాల శ్రీనుబాబు, చిలకల గుణేశ్వరరావు, వెన్నెల చిన్నారావు, మామిడి ఈశ్వర రెడ్డి, కారు శివలింగ బాబు, చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

# నిరుపయోగంగా మారిన మార్గం - కూటమి ప్రభుత్వాన్ని దిష్టిబొమ్మలుగా తిట్టిన స్థానికులు



**అల్లూరి జిల్లా, చింతపలి ఆకాంక్ష జులై 1 :-** మండలంలోని అన్నవరం పంచాయతీ నుంచి కొత్తూరు బయలు, గాలిపాడు, శుద్ధగరువు మీదుగా వర్తనపల్లి ప్రధాన కూడలి వరకు వెళ్లే రోడ్డుపై వర్షాలు కురిసిన చెరువులా మారింది. ప్రజలు ప్రయాణించే రహదారి జలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు పనులను గత పదేళ్లలో నాలుగు సార్లు పాలకులు శంకుస్థాపన చేసినప్పటికీ పూర్తి చేయలేకపోయారని అన్నవరం మాజీ ఎంపీటీసీ సభ్యుడు కిలో కృష్ణ, నాగేశ్వరరావు, గోపి, కిలో వరహాలు బాబు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో కుడుముసారి, తమ్మెంగులు, జిమాడుగుల మండలంలోని అనగారాపల్లి పంచాయతీ ప్రజలు చింతపల్లి, నర్సీపట్నం వెళ్లేందుకు ఈ మార్గాన్ని ఆశ్రయిస్తున్నారు. అయితే, రోడ్డుపై పెద్ద పెద్ద గుంటలతో వర్షపు నీరు నిలిచిపోవడంతో చెరువులా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్ శివారెడ్డి దక్కించుకున్నా, పనులు మధ్యలోనే నిలిపివేయడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. కూటమి ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి అన్నవరం నుంచి శుద్ధగరువు మీదుగా వర్తనపల్లి వరకు నిరుపయోగంగా ఉన్న రోడ్డును త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జన సైనికులు వంపూరు.గంగులయ్యకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన జై భీమ్ జర్నలిస్ట్ సంఘం సోదరులు



**పాడేరు అల్లూరి జిల్లా/ ఆకాంక్ష న్యూస్ జులై 1:** అల్లూరి జిల్లా జనసేన సీనియర్ నాయకులు మరియు నేటి అరకు మరియు పాడేరు నియోజకవర్గం మరియు అరకు పార్లమెంటు ఇన్చార్జ్ అయినటువంటి వంపూరు, గంగులయ్య జన్మదినం సందర్భంగా నేడు పాడేరు ప్రధాన కేంద్రంలో గల జనసేన కార్యాలయంలో ఆయనను అల్లూరి జిల్లా జై భీమ్ జర్నలిస్టుల సంఘం వారు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి దుస్సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు వంపురు,గంగులయ్య మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఏర్పడిన జై భీమ్ జర్నలిస్టు సంఘం సోదరులందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నేడు ప్రజలు స్వేచ్ఛ జీవితం కొనసాగిస్తున్నారంటే దానికి కారణం జర్నలిజం అనడంలో ఎటువంటి సందేహం లేదని,ఎందుకంటే ప్రజలు పడుతున్న సమస్యలు, ఇబ్బందులు పత్రికల్లో, మీడియాలో ఆ కథనాలు ప్రసారం చేసి వెలుగులోకి తీసుకువచ్చి అటు అధికారులకు ఇటు ప్రజాప్రతినిధులకు తెలిసేలా చేసి ఆ సమస్యలు పరిష్కారం చేసేందుకు కీలక పాత్ర పోషిస్తుంది జర్నలిస్ట్ సోదరులు అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. మీరు ప్రజాసమస్యలు ధైర్యంగా వెలుగులోకి తీసుకు వచ్చినప్పుడు కొన్ని సందర్భాల్లో కొన్ని సమస్యలు ఎదురవుతుంటాయి, అలాగే బెదిరింపులు కూడా వస్తుంటాయి,అటువంటి సమస్యలు బెదిరింపులు వచ్చినప్పుడు మీరు అధైర్య పడవద్దు మీకు ఎల్లవేళలా నేను మా కూటమి ప్రభుత్వంరక్షణ కవచంలా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

# ఏపీ టూరిజం ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలి.



**ఆకాంక్ష న్యూస్ అరకు నియోజకవర్గం జులై 01 :-** అనంతగిరి మండల కేంద్రం లో మంగళవారం సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య ఆదోర్యంలో అనంతగిరి హరిత రిసార్ట్స్ కార్మికులతో కలిసి నిరసన చేశారు ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ టూరిజం రిషార్ట్స్ ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టం ఉల్లంఘించి ఏ విధంగా ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తారని ప్రశ్నించారు భవిష్యత్తులో కార్మికులు అందరూ కలిసి కట్టుగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఏపీ టూరిజం ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలని కోరారు.జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు ఈకార్యక్రమంలో సిఐటియు టూరిజం యూనియన్ నాయకులు దోనేరి విజయకుమార్ సిఐటియు నాయకులు దీసారి బుద్దరాజు శ్రీను, రాంప్రసాద్,మంగు,గిరిజన సంఘం నాయకులు పాంగి మద్దు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో ఘనంగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యారాస విశ్వేశ్వర రాజు పుట్టినరోజు వేడుకలు



**అల్లూరి జిల్లా ఆకాంక్ష న్యూస్ జులై 1:** పాడేరు శాసనసభ్యులు, మన్యం పులి మత్స్యారాస విశ్వేశ్వర రాజు తమ పుట్టినరోజును ఈరోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా జీకే. వీధి మండల నాయకులు, ఎంపీపీలు, సర్పంచులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యారాస విశ్వేశ్వర రాజు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దేవుడిని మనస్పూర్తిగా కోరుకుంటూ, కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో పలువురు ముఖ్య నాయకులు పాల్గొని, ఎమ్మెల్యే రాజు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# ప్రజాసేవకు అంకితమైన లోకుల గాంధీ: అల్లూరి సీతారామ జిల్లాలో జయంతి వేడుకలు



**అల్లూరి జిల్లా, ఆకాంక్ష న్యూస్ జులై 1:** అల్లూరి సీతారామ జిల్లా, గూడెంకొత్తవీధి మండలంలో స్వర్గీయ లోకుల గాంధీ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల కమిటీ ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, మండల అధ్యక్షులు కాకురి శేఖర్ ఆధ్వర్యంలో పేద మహిళలకు, వృద్ధులకు వస్త్రదానం (చీరలు, దుప్పట్లు) పంపిణీ చేశారు. మన్యంలో గొప్ప నాయకుడిగా పేరుపొందిన లోకుల గాంధీ మన్యంలోనే ఉన్నత విద్యనభ్యసించి, విదేశాలలో ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ కూడా ప్రజల సేవ కోసం ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చారని వక్తలు కొనియాడారు. నేడు ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు రిమల పాల్, నడిగట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఇంచార్జ్ వంపూరు గంగులయ్య పుట్టినరోజు వేడుకలు జీకే వీధి మండలంలో ఘనంగా నిర్వహణ



**అల్లూరి జిల్లా, ఆకాంక్ష న్యూస్ జూన్ 1:** అల్లూరి జిల్లా జీకే. వీధి మండల పరిధిలో మంగళవారం నాడు అరకు పార్లమెంట్ పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డా. వంపూరు గంగులయ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ మార్క్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో పంచాయతీ ఇంచార్జ్లు గడుతురి పరమేశ్, గెమ్మెలి నర్సింగ్, నగేష్తో పాటు కూటమి సభ్యులు, అల్లూరి జిల్లా మహిళా యూత్ అధ్యక్షురాలు ముక్కలి కళ్యాణి, టీడీపీ సీనియర్ నాయకులు ముక్కలి మహేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు వివిధ పాఠశాలలను సందర్శించి కేక్ కట్ చేసి, పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. మండల ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ్ మార్క్ మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భావం నుండి ఏజెన్సీ ప్రాంతంలో పార్టీకి వంపూరు గంగులయ్య మూలస్తంభంగా నిలిచారని, పార్టీని బలోపేతం చేయడానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఆయన కష్టానికి, నిజాయితీకి ప్రతిఫలంగా ప్రతి జన సైనికుడు ఆయన వెనుక నిలబడి పార్టీ బలోపేతానికి ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కూటమి నాయకులతో పాటు పిల్లలు కూడా పాల్గొన్నారు.